రాగం :	తాళం :	గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు	సంగీతం : కె. రామాచారి

# 20. అదిగదిగో

ప॥ అదిగదిగో ఆ మబ్బుల మాటున అందాలొలికే హరివిల్లు
ఇదిగిదిగో ఇటు చిటపట చినుకుల చిత్రమైన తొలకరి జల్లు ॥ అదిగదిగో ॥

చ॥1 ఎక్కువ నేనని తక్కువ నీవని ఏ బేధాలు లేకుండా
ఏడు రంగులూ స్నేహం నెరిపే ఎంతో చక్కని హరివిల్లూ ॥ అదిగదిగో ॥

చ॥2 ఎండా వానా వచ్చిన వేళల ఎదరౌతుందా హరివిల్లు
ఎప్పుడు కావాలంటే అప్పుడు చప్పున రాదీ హరివిల్లు ॥ అదిగదిగో ॥

చ॥3 నింగికి నేలకు నిచ్చెన వేసే రంగురంగులా హరివిల్లు
ఆడే పాడే పిల్లల మనసులు అలరించేదా హరివిల్లు ॥ అదిగదిగో ॥